తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
8- జనవరి
2026
సంపుటి 100
సంచిక 60
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna

## నావికాదళ హెలికాప్టర్లపై
# కీలక స్పష్టత






- ఎంహెచ్‌ఉ60ఆర్ వినియోగం, డెలివరీలపై అడ్మిరల్ దినేశ్ త్రిపాఠి వివరాలు
- యుటిలిటీ హెలికాప్టర్‌ఉమరైన్‌పై హెచ్‌ఏఎల్‌తో డిజైన్ అభివృద్ధి
- లైట్ యుటిలిటీ హెలికాప్టర్‌కు నో

న్యూఢిల్లీ, జనవరి 7 తరంగాలు: భారత నౌకాదళ హెలికాప్టర్ సామర్థ్యాలపై కీలక అంశాలను నౌకాదళాధిపతి దినేశ్ కె త్రిపాఠి వెల్లడించారు. హెలికాప్టర్లపై జరిగిన

వివరాలు2లో..



## అద్భుతం..
# అంజన్న క్షేత్రం


### అరుణాచలం, సింహాచలం తరహాలో గిరి ప్రదక్షణ ఆరు కిలో మీటర్లు

**మల్యాల, జనవరి 7 తరంగాలు:** : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయ రూపురేఖలు మారబోతున్నాయి. భక్తుల సౌకర్యార్థం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గిరి ప్రదక్షణ' ప్రాజెక్టు పనులు ఇప్పుడు క్షేత్రస్థాయిలో వేగవంతమయ్యాయి. అరుణాచలం, సింహా చలం, చిలుకూరు బాలాజీ తరహాలో గిరిప్ర దక్షణ ఏర్పాట్లకు ప్రభుత్వం నిర్ణయించింది. కొండగట్టు గిరిప్రదక్షణ ప్రాజెక్టు కొరకు అధికారుల అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ల ప్రత్యేక కృషి , చొరవతో సమస్య పరిష్కారం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. గిరిప్రదక్షణ రహదారి మొత్తం పొడవు 6 కిలోమీటర్లు ఉంటుంఇందులో 3 కిలోమీటర్లు ఘాట్ రోడ్, మిగతా మార్గం మట్టి రోడ్డు ఉండ నుంది. 50 ఫీట్ల వెడల్పుతో రహదారి నిర్మాణానికి ప్రణాళిక

వివరాలు2లో..

## ఢిల్లీ విమానాశ్రయంలో
# ఉగ్రవాద నిరోధక విన్యాసం


- విమానయాన భద్రతపై సంయుక్త మాక్ డ్రిల్
- ఎయిర్ ఇండియా ఐ జీఎస్‌డీ కాంప్లెక్స్ వద్ద విన్యాసం
- సమన్వయంతో బలోపేతమైన భద్రతా వ్యవస్థ




2లో..

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్
# కేసులో కీలక మలుపు

- సీఎం సోదరుడు కొండల్ రెడ్డికి ఎస్‌ఐటీ నోటీసులు
- ఇద్దరు బీఆర్‌ఎస్ నేతలకూ విచారణకు పిలుపు



2లో..

# ఇది సర్వభ్రష్టు ప్రభుత్వం

### ఖమ్మంలో బీఆర్‌ఎస్ నూతన సర్పంచుల అభినందన సభలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ



### కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

- యూరియా కొరత, గ్యారెంటీల వైఫల్యంపై ప్రశ్నలు
- బీఆర్‌ఎస్ పాలనలోనే రైతులకు భరోసా

**ఆర్‌ఖమ్మం, జనవరి 7 (తరంగాలు ప్రతినిధి):** కాంగ్రెస్ సర్వభ్రష్టు ప్రభుత్వం అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవాంఖమ్మం నగరంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ నూతన సర్పంచులు, ఉప సర్పంచుల అభినందన సభలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు యూరియా కొరత లేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు

వివరాలు2లో..

## గ్రీన్‌ల్యాండ్‌పై
# ట్రంప్ గురి

### పావులు కదుపుతున్న అమెరికా అధ్యక్షుడు వ్యతిరేకిస్తున్న ఐరోపా దేశాలు



**వాషింగ్టన్, జనవరి 7 తరంగాలు:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కన్ను గ్రీన్‌ల్యాండ్‌పై పడింది. ఎలాగైనా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకు నేందుకు తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకు అవసరమైన ఎంపికలపై అధ్యక్షుడు


వివరాలు2లో..

## చీఫ్ మినిస్టర్స్ కప్-2025
# రెండో ఎడిషన్‌కు శ్రీకారం

- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు విస్తృత క్రీడా పోటీలు
- 8 నుంచి 17 వరకు టార్చ్ ర్యాలీ- 44 రకాల క్రీడల్లో శాట్స్ నిర్వహణ

హైదరాబాద్, జనవరి 7 (తరంగాలు ప్రతినిధి): :గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ నెలలో జరగనున్న క్రీడా పోటీలకు సంబంధించి చీఫ్ మినిస్టర్స్ కప్‌ఉ2025 రెండో ఎడిషన్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరిం చారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడలకు మరింత ప్రోత్సా హం ఇచ్చే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 8 నుంచి 17 వరకు పది రోజుల పాటు టార్చ్ ర్యాలీ కొనసాగనుంది. డిసెం బర్‌లో జరగాల్సిన ఈ పోటీలు వివిధ కారణాలతో వాయిదా పడగా, తాజా

వివరాలు2లో..



## రాయలసీమ ఎత్తిపోతలపై
# రాద్ధాంతమట!

### దేవాదులకు అడ్డు చెప్పానా?



**నీళ్ల అంశంలో తెలంగాణ నాయకులు పోటీపడి మాట్లాడుతున్నారు.. అబద్ధాన్ని వందసార్లు చెబుతున్నారు ప్రజల మధ్య విరోధం పెట్టొద్దు, సెంటిమెంట్స్‌తో ఆడుకోవద్దు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

హైదరాబాద్, జనవరి 7 (తరంగాలు ప్రతినిధి): ప్రజల కోసం రాజకీయం చేయాలి కానీ నీళ్లపై రాజకీయం చేయొద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని, పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని తెలిపారు. బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం చంద్రబాబు మీడి యాతో మాట్లాడారు. ఇటీవల కాలంలో రాజకీయాలు చూస్తుంటే అర్థం కాకుండా ఉన్నాయని అభిప్రాయపడ్డారుదేవాదుల ప్రాజెక్టు గోదావరి నదిపై ఎగువ ప్రాంతం లో ఉందని, పోలవరం దిగువన ఉందని, దేవాదుల నుంచి మీరు నీళ్లు తీసుకున్నప్పు డు తాను అభ్యంతరం చెప్పకపోయినప్పటి కీ.. పోలవరం నుంచి నీళ్లు తీసుకోవడంపై మీరు

వివరాలు2లో..

## రాయలసీమ ఎత్తిపోతలపై రాద్ధాంతమట!

మొదటి పేజి తరువాయి

అభ్యంతరం చెప్పడంలో అర్థముం దా అని ప్రశ్నించారు. తెలంగాణలోని దేవాదుల, కల్వకుర్తి తానే ప్రారంభించానని, కృష్ణాలో 20 టీఎంసీల నీళ్ల పొదుపు చూపించి భీమా పూర్తి చేశామని గుర్తు చేశారఆర్డీఎస్‌లో నీరు లేకపోతే జూరాల లింక్ పెట్టి మహబూబ్‌నగర్‌లో 40 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని చెప్పా రు. హైదరాబాద్‌కు వారానికి ఒక్కసారి తాగునీరిచ్చే పరిస్థితి నుంచి నాగార్జునసాగర్ నీళ్లిచ్చామని తెలిపారు. తెలుగుజాతి కోసం అద్భుతమైన నగ రం ఉండాలని మంచి ఎకో సిస్టం తయారు చేశామని, దేశంలోనే అత్యధిక పర్ క్యాపిటా ఇన్‌కం, మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్ కావడం సంతోషమన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్ట్, హైటెక్ సిటీ, సైబరాబాద్,బయోటెక్నాలజీ, ఫార్మా, ఫైనాన్స్ డిస్ట్రిక్ అన్ని ఆ రోజున పెట్టినవే, కనీ ఇవన్నీ తామే చేశామని ఏ రోజు చెప్పలేదన్నారు. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని, పైన మీరు తీసుకోవడాన్ని తాను స్వాగతిస్తున్నానని తెలిపారు. పోలవరం వద్ద పొదుపు చేసుకుని నీళ్లు ఇస్తే రాయలసీమ బాగుపడుతుందని, మిగులు జలాలు ఉన్నప్పుడు అవసరమైతే తెలంగాణకు కూడా వాడుకునే అవకాశం ఉంటుందన్నారుకానీ నీళ్ల అంశంలో తెలంగాణ నాయకులు పోటీ పడి మరీ మాట్లాడుతున్నారని, ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కృష్ణా నదీలో నీళ్లు తక్కువగా ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టమని, కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదన్నారు. రాయలసీమ ఎత్తి పోతలపై ఇటీవల చేసిన వ్యాఖ్యల్లో అర్థం ఉందా అని ప్రశ్నించారు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు.ఈ ప్రాజెక్టుపై 2020లోనే ఎన్జీటీ స్టే.రాయలసీమ ఎత్తిపోతలపై 2020మేలో తెలంగాణ నుంచి ఎన్జీటీని ఆశ్రయించారని, ఏపీ వద్ద ఉన్న అనుమతులను సమర్పించాలని, అప్పటివరకు స్టే ఇచ్చారని గుర్తు చేశారు. 2020 జూలైలో డీపీఆర్ ఇవ్వాలని సూచిస్తే దానిని అడ్డం పెట్టుకుని ఆనాటి ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ప్రారంభించిందని వెల్లడించారుఅదే సంవత్సరంలో ఎన్జీటీ జోక్యం చేసుకుని ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లేవని ప్రాజెక్టు పనులను ఆపారని చెప్పారు. వాస్తవాలు ఈ విధంగా ఉన్నప్పటికీ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా మంది నాపై బురద జల్లాలని ప్రయత్నించారని తెలిపారు. దేశంలోనే నదుల అనుసంధానం జరగాలని, తద్వారా దేశమంతా సస్యశ్యామలం అవుతుందన్నారరాష్ట్రం లోని అన్ని ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనే ప్రారంభమయ్యాయని, ఇప్పుడు ఎవడికీ ప్రాజెక్టులు తెలియవని, జియోగ్రఫీ తెలియకుండానే రాజకీయాలు మాత్రం మాట్లాడుతారని విమర్శించారు. నీళ్ల విషయంలో రాజకీయాలు అవసరం లేదని, తెలుగు జాతి అంతా ఒక్కటే అని, రెండు రాష్ట్రాల మధ్య ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఉండాలని హితవు పలికారు. 2 రాష్ట్రాల ప్రజల మధ్య విరోధం పెట్టడం, సెంటిమెంట్‌తో ఆడుకోవడం మంచిది కాదన్నారు.

## ఇది సర్వభ్రష్టు ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

లైన్లలో నిలబడే పరిస్థితి వచ్చిందని అన్నారు.యూరియా దుకాణాల్లో లేకపోతే యాప్‌లలో ఎలా కనిపిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కంటే కూల్చివేతలు, ఎగవేతలే ఎక్కువగా కనిపిస్తున్నాయని విమర్శించారు. కౌలు రైతులకు ఇవ్వాల్సిన సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏమయ్యాయని నిలదీశారు. రెండేళ్ల పాలనలో ఒక్క స్పష్టమైన అభివృద్ధి కార్యక్రమం కూడా చూపించలేకపోతున్నారని అన్నారు.ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ పని చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇదే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, రైతులకు యూరియా అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కమీషన్ల కోసమే మంత్రులు పనిచేస్తున్నారని, 30 శాతం ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను భద్రంగా ఉంచుకుంటామని చెప్పిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రెండేళ్లు గడిచినా గ్యారెంటీలు అమలు కాలేదని అన్నారు.ఈ సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ బలమైన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చర్చ ఏది?

హైదరాబాద్, : స్థానిక సంస్థల ఎన్నికలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఏమైందని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నడిచినప్పటికీ బీసీ రిజర్వేషన్లపై కనీసం చర్చించకపో వడం చాలా బాధాకరమన్నారు.బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీ వేదికగా చర్చించి రిజర్వేషన్లపై కేంద్ర పైన ఒత్తిడి పెంచడానికి ఒక రాజకీయ కార్యాచరణ ప్రకటించాలని మొదటి నుంచి బీసీలు డిమాండ్ చేస్తున్నా, అన్ని రాజకీయ పార్టీల నేతలు కలిసి విజ్ఞప్తి చేసినా అసెంబ్లీలో మాత్రం ప్రతిపక్షలు మౌనం పాటించాయన్నారు. అధికార పార్టీ తన బాధ్యత మర్చిపోయిందని ఆయన నిర్వహించిన బీసీ సమాజం ఒప్పుకునే పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాలతో సమావేశం ఏర్పా టు చేయాలని, బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒకవైపు న్యా యపోరాటం, ఇంకొక వైపు రాజకీయ పోరా టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. బీసీల ఆకాంక్షలు విస్మరిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బీసీలు తిరుగుబాటు చేస్తారని, వచ్చే ఎన్నికల్లో బీసీ వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెబుతామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# నావికాదళ హెలికాప్టర్లపై కీలక స్పష్టత

మొదటి పేజి తరువాయి

తాజా ఇంటర్వ్యూలో, ప్రస్తుత కొనుగోళ్లు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై స్పష్టత ఇచ్చారు.ఎంహెచ్‌ఉ60ఆర్ హెలికాప్టర్ల విషయానికి వస్తే, మొత్తం 24 హెలికాప్టర్లలో మూడు ప్రస్తుతం అమెరికాలో 'ఫాలోఉఆన్ ట్రైనింగ్ల కోసం వినియోగంలో ఉన్నాయని తెలిపారు. 2025 ఆగస్టు నుంచి 2027 జూలై వరకు భారత సిబ్బందికి శిక్షణ కొనసాగుతుందని చెప్పారు. మరో మూడు ఎంహెచ్‌ఉ60ఆర్ హెలికాప్టర్లు 2026 ప్రారంభంలో భారత్‌కు డెలివరీ కానున్నాయని, అలాగే భారత్‌కు ప్రత్యేకమైన పరికరాల (ఇండియా యూనిక్ ఎక్విప్‌మెంట్) ట్రయల్స్ కోసం మరో మూడు హెలికాప్టర్లు అమెరికాలో పరీక్షలు ఎదుర్కొంటున్నాయని వివరించారు. ఈ పరీక్షలు పూర్తైన అనంతరం అవి భారత్‌కు అందజేయబడతాయని స్పష్టం చేశారు.నౌకలపై వినియోగించే యుటిలిటీ హెలికాప్టర్లలో ఉన్న సామర్థ్య లోపాన్ని అధిగమించేందుకు, భారత నౌకాదళం 'యుటిలిటీ హెలికాప్టర్ ఉ మరైన్ (యూహెచ్‌ఉఎం)' ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ఈ హెలికాప్టర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ కేసును హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్తో కలిసి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.లైట్ యుటిలిటీ హెలికాప్టర్ (ఎల్‌యూహెచ్) విషయమై మాత్రం స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. నౌకాదళ అవసరాలకు అనుగుణమైన నాణ్యతా ప్రమాణాలను (క్వాలిటేటివ్ రిక్వైర్మెంట్స్) ఎల్‌యూహెచ్ తీరించలేకపోయిందని, అందువల్ల దాన్ని కొనుగోలు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు.భవిష్యత్ భారీ హెలికాప్టర్ల విషయానికి వస్తే, భారత వైమానిక దళం (ఐఏఎఫ్) కోసం ఐఎంఆర్‌హెచ్, నౌకాదళం కోసం డీబీఎం ఆర్‌హెచ్ అభివృద్ధికి హెచ్ఏఎల్‌తో సంయుక్త డిజైన్ అండ్ డెవ లప్‌మెంట్ కేసు ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ ప్రాజె క్టుకు ఐఏఎఫ్ లీడ్ సర్వీసుగా వ్యవహరిస్తుండగా, ప్రస్తుతం ఇది ప్రీఉఏఓఎన్ దశలో ఉందన్నారు. డీబీఎంఆర్‌హెచ్‌ను మూడు వేరియం ట్లలో అభివృద్ధి చేయాలని నౌకాదళం కోరుతోందని చెప్పారు.ఈ వివరాలన్నీ భారత నౌకాదళం భవిష్యత్ వైమానిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలకంగా మారనున్నాయని రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

## ఢిల్లీ విమానాశ్రయంలో ఉగ్రవాద నిరోధక విన్యాసం

ఢిల్లీ, జనవరి 7 తరంగాలు:

దేశ రాజధాని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉగ్రవాద ముప్పును ఎదుర్కొనేందుకు భారీ స్థాయి సంయుక్త భద్రతా విన్యాసం నిర్వహించారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ఆధ్వర్యంలో, జాతీయ భద్రతా దళం, ఢిల్లీ పోలీసులు కలిసి ఈ విన్యాసాన్ని విజయవంతంగా చేపట్టారు.ఎయిర్ ఇండియా జీఎస్‌డీ కాంప్లెక్స్ గేట్ వద్ద ఉగ్రదాడి జరిగినట్టుగా ఊహించి మాక్ డ్రిల్ నిర్వహించారు. క్విక్ రెస్పాన్స్ బృందాలు, బాంబు గుర్తింపుఉనిర్వీర్య విభాగం, శునక దళం, ప్రత్యేక కమాండోలు, విమానయాన భద్రతా విభాగం, అగ్నిమాపక, వైద్య సేవల సిబ్బంది సహా అనేక శాఖలు సమన్వయంతో పాల్గొన్నారు.విభిన్న విభాగాల బృందాలు ఒకే లక్ష్యంతో, వేగంగా స్పందిస్తూ అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చర్యలను ప్రదర్శించాయి. ఉగ్రవాద ముప్పు వేళ విమానాశ్రయ భద్రతను కాపాడటంలో సంయుక్త కార్యాచరణ ఎంత కీలకమో ఈ విన్యాసం స్పష్టంగా తెలియజేసింది.విన్యాసం పరస్పర సహకారం ద్వారా జాతీయ విమానయాన భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. దేశ కీలక మౌలిక సదుపాయాల రక్షణకు భద్రతా దళాలు ఎప్పుడూ అప్రమత్తంగా, సిద్ధంగా ఉంటాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

### - రేపు ఉదయం 11 గంటలకు హాజరు కావాలన్న ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 7 తరంగాలు:



తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు జారీ చేసింది. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొందిదర్యాప్తులో భాగంగా, రేవంత్ రెడ్డి విపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో కొండల్ రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు ఆధారాలు లభించాయని సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం నమోదు చేసుకునేందుకు విచారణకు పిలి చినట్లు అధికారులు తెలిపారుఇదే కేసులో మరో ఇద్దరు బీఆ ర్ఎస్ నేతలకు కూడా ఎస్ఐటీ నోటీసులు పంపింది. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను కూడా రేపు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు కూడా ఇలాంటి నోటీసులు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఎస్ఐటీ దర్యాప్తు కొనసాగుతోందని, సంబంధితులందరి వాంగ్మూలాల చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు

# అద్భుతం.. అంజన్న క్షేత్రం

మొదటి పేజి తరువాయి

సిద్ధం చేస్తున్నారు.30 ఫీట్ల రోడ్డు, 20 ఫీట్ల ఫుట్పాత్ నిర్మాణంపై అధ్యయనం చేస్తున్నారుభక్తుల సౌకర్యార్థం లైటింగ్, పార్కింగ్ సదుపాయాల ఉంటాయి 1150 మీటర్ల రహదారి ఫారెస్ట్ పరిధిలోకి వస్తుందని గుర్తించారు. గిరిప్రదక్షణకు ఫారెస్ట్ శాఖ పూర్తి సహకారం ఇవ్వలసి ఉంటుంఫారెస్ట్ భూమికి బదులుగా ఎండోమెంట్ భూమి ఇచ్చే ప్రతిపాదన కూడా ఉందిగిరిప్రదక్షణ కొరకు ముఖ్యంగా రోడ్డు విస్తారంగా ఉండాలని మార్గ మధ్యలో భక్తులకు త్రాగునీరు, శౌచాలయాలు, విశ్రాంత కేంద్రాలు , తదితర అంశాల గురించారు. గిరిప్రదక్షణ కొరకు అంచనా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఇటీవలే జగిత్యాల కలెక్టర్ ఆదేశించారు.దాదాపు 40 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు, విద్యుత్ దీపాలు, అటవీ శాఖ అనుమతుల గురించి, పనుల అంచనా వ్యయాల గురించి ప్రభుత్వానికి నివేదించనున్నారఈ మార్గాన్ని అత్యంత ఆధునిక ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కొండగట్టు అంజన్న క్షత్రానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచడమే కాకుండా, ప్రయాణం సులభతరం చేసేలా ఈ రహదారి నిర్మాణం జరగనుంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో, తిరుమల తిరుపతి దేవస్థానం కొండగట్టులో రూ. 35.19 కోట్లతో భారీ సత్రం నిర్మాణానికి ముందుకు వచ్చింది. టిటిడి సత్రం నిర్మాణం మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గిరి ప్రదక్షణ రోడ్డు పనులు ఏకకాలంలో ఊపందుకోవడంతో కొండగట్టు పరిసరాల్లో అభివృద్ధి జోరు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో కొండగట్టు భక్తి పర్యాటక కేంద్రంగా విరాజిల్లనుండి.

# గ్రీన్‌ల్యాండ్‌పై ట్రంప్ గురి

మొదటి పేజి తరువాయి

ట్రంప్, ఆయన బృందం రంగంలోకి దిగింది. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ఎంపికలపై చర్చిస్తోందని వైట్‌హౌస్ మంగళవారం ప్రకటించిందివెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా గ్రీన్‌ల్యాండ్‌ను తమ నియంత్ర ణలోకి తీసుకునేందుకు యత్నిస్తున్నారు. గ్రీన్ ల్యాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని, అది తమ జాతీయ భద్రతకు అవసరమని వైట్‌హౌస్ పేర్కొంది. దానిని స్వాధీనం చేసుకునేందుకు తమ వద్ద చాలా వ్యూహాలు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని వాడే విషయం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు.గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం చేసుకునే మార్గాల గురించి ఓవల్ కార్యాలయంలో చర్చలు కొనసాగుతున్నాయని, సలహాదారులు వివిధ మార్గాలపై చర్చిస్తున్నారన్నారుకాగా గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా నాటో నేతలు చేసిన ప్రకటనలపై ట్రంప్ భయపడటం లేదని అన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా కొనుగోలు చేయడం లేదా ఆ భూభాగంతో స్వేచ్ఛా అనుబంధ ఒప్పందం (సీఓఎఫ్ఎ) ఏర్పరుచుకోవడం కూడా ఉందని పేరు వెల్లడించేందుకు నిరాకరించిన ఒక అధికారి తెలిపారు. సీఓఎఫ్ఐ ఒప్పందం గ్రీన్ల్యాండ్ను అమెరికాలో భాగం చేయాలనే ట్రంప్ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని అన్నారువెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అనంతరం గ్రీన్‌ల్యాండ్‌పై సుమారు రెండు నెలల్లో నిర్ణయం ప్రకటిస్తానని ట్రంప్ ఆదివారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి గ్రీన్‌ల్యాండ్ పేరు వార్తల్లో వినిపిస్తోంది. రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ట్రంప్ పదేపదే గ్రీన్‌ల్యాండ్ విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు తాజాగా ఈ విషయంలో మరింత వేగంగా తన వ్యూహాలను అమలు చేస్తున్నారు.

### చీఫ్ మినిస్టర్స్ కప్-2025

# రెండో ఎడిషన్‌కు శ్రీకారం

మొదటి పేజి తరువాయి

షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు నిర్వహించేందుకు నిర్ణయించారుపోటీల నిర్వహణ షెడ్యూల్‌ను పరిశీలిస్తే, ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయి. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం 44 రకాల క్రీడల్లో శాట్స్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించనున్నారఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, శాట్స్ ఎండీ సోనీబాల తదితరులు పాల్గొన్నారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, పోటీ స్ఫూర్తి పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్**

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపుతో మండల, జిల్లా కేంద్రాల్లో నిరసనలు**



హైదరాబాద్, జనవరి 7 తరంగాలు:

రాష్ట్రంలో బీసీల బతుకులు మారాలంటే 'బీసీ సబ్ ప్లానా చట్టం ఒక్కటే మార్గమని, దానిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. అన్ని కలెక్టరేట్లు, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో పార్టీ శ్రేణులు వినతిపత్రాలను సమర్పించాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. 'ప్రస్తుతం బడ్జెట్‌లో బీసీల కోసం కేటాయిస్తున్న నిధులు ఇతర పథకాలకు మళ్లించబడు తున్నాయి.సబ్ ప్లాన్ చట్టం వస్తే, కేటాయించిన నిధులు కేవలం బీసీల సంక్షమం కోసమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక్క రూపాయి కూడా పక్కదారి పట్టే అవకాశం ఉండదు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు బడ్జెట్లో నామమాత్రపు నిధులు ఇవ్వడం అన్యాయం. 'ఎవరి జనాభా ఎంత ఉందో.. వారికి బడ్జెట్లో అంత వాటా' ఉండాలనేది మా ప్రధాన డిమాండ్. ఇది చట్టబద్ధమైన సబ్ ప్లాన్ ద్వారానే సాధ్యమవుతుంకుల వృత్తులపై ఆధారపడిన వారు నేడు ఆర్థిక సంక్షభంలో ఉన్నారు. సబ్ ప్లాన్ నిధులతో ఈ కుల వృత్తులకు ఆధునిక యంత్రాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య, విదేశీ విద్యానిధి, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ వంటి కార్యక్రమాలు నిరంతరాయంగా సాగాలంటే ప్రత్యేక నిధి అవసరం. తక్షణమే అసెంబ్లీలో బీసీ సబ్ ప్లాన్ బిల్లును ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలి. లేని పక్షంలో తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పల్లె పల్లె నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం' అని హెచ్చరించారుఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు సంపత్, వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పోలు రాజు, సౌత్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ సోషల్ మీడియా కన్వీనర్ రమణ చారీ, ఉమ్మడి జిల్లా నాయకులు గరిగే జశ్వంత్, వడల రాహుల్, అరెల్లి రాము, మూతినేని సర్వేశ్వర్, గాదె సాయి తేజ, పచ్చిమట్ల అశోక్ గౌడ్, రసాల శ్రీనివాస్, బగ్గి రాజు, అడప భిక్షపతి, అడప శ్రవణ్, మంచాల పద్మ, గరిగే సుమతి, వంగరి పుష్ప, అడప ధనలక్ష్మ, బాలినే లక్ష్మ పాల్గొన్నారు.

## పదవీ కాలం తీరే వేళ స్టడీ టూరా?

హైదరాబాద్ సిటీ జనవరి 7 తరంగాలు:

: మరో నెల రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి గడువు ముగియనుంది. నగరం లో పరిష్కారం కాని సమస్యలెన్నో ఉన్నా యి. సరిగ్గా ఈ సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రజాప్రతినిధులు స్టడీ టూర్ పేరుతో చేపట్టిన పర్యటన విహారయాత్రగా మారింది. నగరంలో చెత్త నిర్వహణ, నదుల సుందరీకరణ వంటి కీలక అంశాలను గుజరాత్‌లోని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి నేర్చుకుంటామని చెప్పి వెళ్లిన కార్పొరేటర్లు.. జల్సాలు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయిమేయర్ గద్వాల విజయలక్ష్మ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత నేతృత్వంలోని ఈ బృందం అధ్యయనం కంటే ఆనం దం కోసమే ఎక్కువ సమయం కేటాయిస్తున్నట్లు తెలుస్తున్నది. అహ్మదాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ అమలు చేస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఘన వ్యర్థాల నిర్వహణ, సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ పద్ధతులను పరిశీలించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారుకానీ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన కార్పొరేటర్ల బృందం అహ్మదాబాద్‌లోని పర్యాటక ప్రాంతాలను చుట్టేస్తోంది. సముద్ర తీరంలో సేద తీరుతూ, బీచులలో ఏటీవీ బైకులు నడుపుతూ, గ్రూప్ ఫోటోలకు ఫోజులిస్తూ విహారయాత్రను ఆస్వాది స్తున్నారు. ఎంఐఎం పార్టీకి చెందిన కార్పొరేటర్లు గుజరాత్ పర్యటనను పక్కనపెట్టి, పొరుగున ఉన్న రాజస్థాన్‌కు వెళ్లడం గమనార్హం. వారు నేరుగా ప్రసిద్ధ అజ్మీర్ దర్గాను సందర్శించి, ఖాజా మొయినుద్దీన్ చిష్తీకి చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో మునిగిపోయారునెల రోజుల్లో ఏం ఉద్ధరిస్తారు?అసలు ఈ సమయంలో టూర్ ఎందుకన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఫిబ్రవరి 10తో ప్రస్తుత పాలకమండలి గడువు తీరనుంది. చేతిలో ఉన్నది కేవలం 30 రోజులు మాత్రమే. ఈ తక్కువ సమయంలో

# కేసీఆర్ పాలనలోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి జరిగాయి

**స్థానిక ఎన్నికల్లో పోరాడి పార్టీ జెండా నిలబెట్టిన సర్పంచ్ లకు అభినందనలు**
**బీఆర్ఎస్ పార్టీ పట్ల రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది**
**ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు, మాజీ ఎంపీ నామ**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 07 తరంగాలు : ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆత్మీయ సమావేశం ఖమ్మం పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాకారం చేసే విధంగా పాలన చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి అని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఖమ్మంలో కేటీఆర్ బైక్ ర్యాలీ కి అపూర్వ స్పందన వచ్చిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ముగ్గురు మంత్రులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన మన నాయకులు, కార్యకర్తలు వీరుల్లా పోరాడి మన సర్పంచ్ అభ్యర్థులు ను గెలిపించారన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని చోట్ల బీఆర్ఎస్ మద్దతు దారులు గెలిస్తే మరల రీకౌంటింగ్ లు పెట్టి అధికార పార్టీ ఇబ్బందులుకు గురి చేసారని నామ అన్నారు. మంత్రి పదువులు శాశ్వతం కాదని, పుట్టిన నాటి నుండి మంత్రులుగా లేరు అలా అని చచ్చే వరకు ఎవరు మంత్రులు కూడా ఉండరన్నారు. జిల్లా లో ఉన్న మంత్రులు ఎన్ని రాజకీయాలు చేసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేసిన వారిపై పోరాడి పార్టీ జెండాను గులాబీ శ్రేణులు నిలబెట్టారని తెలిపారు. అధికార అండతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. గత పదిహేడవ లోకసభ లో తాను ఎంపీగా, లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఉన్నప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ సమావేశాలను స్థంభింపజేసి రాష్ట్రానికి సరిపడా యూరియా ను తీసుకువచ్చామని కేసీఆర్ పాలనలో ఏనాడు రైతన్నలు యూరియా కోసం ఇబ్బంది పడలేదన్నారు. కేసీఆర్ ముందు చూపుతో రైతులు ఎరువులు విషయం లో కానీ విద్యుత్ విషయం లో కానీ ధాన్యం కొనుగోలు విషయం లో కానీ ఎక్కడ ఇబ్బందులు పడలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి, సంక్షమం పరుగులు పెట్టాలంటే కేసీఆర్ పాలన రావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డ, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు,హరిప్రియ, చంద్రావతి, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ గ్రంధాలయ చైర్మన్ లు ఖమర్, ఉమా మహేశ్వరరావు, దిండిగల రాజేందర్, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, ఉద్యమకారులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# లెర్నింగ్ టెస్ట్‌లో పాస్ అయిన అభ్యర్థులకు హెల్మెంట్లు బహుకరణ

**హెల్మెంట్ వాడకంపై అవగాహన కల్పించిన-జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 6 తరంగాలు : ప్రతి ద్వి చక్రం వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో నూతనంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం లెర్నింగ్ లైసెన్స్ పరీక్షలను స్వయంగా జిల్లా రవాణాశాఖ అధికారి పర్యవేక్షంచారు. దానిలో భాగంగా ధర్మపురి జగదీష్ తనదైన శైలిలో తన మార్కును చూపించారు. లెర్నింగ్ లైసెన్స్ పాసైన అభ్యర్థులకు హెల్మెంట్లు బహుకరించి, హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ మాట్లాడుతూ..ప్రయాణాలు చేసేట ప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వ్యక్తికి కూడా హెల్మెట్ ఎంతో అవసరం అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి నడిపేటప్పుడు ఏ మాత్రం కూడా వాహనాలు జోలికి వెళ్లకూడదన్నారు. మద్యం మానవుడులోని నరాల్లోనికి వెళ్లి నిద్ర వ్యవస్థకు వెళ్తుందని అలాంటప్పుడు నిద్రతోపాటు రాత్రి వాహనాలు వెలుగుల డబల్ గా కనిపించడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మూల మలుపుల వద్ద ఓవర్టేక్ చేయవద్దని, అదేవిధంగా ఎప్పుడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపోయే స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమ చికిత్సతో పాటు 108, 101, 104, సమాచారం అందించి, వారి ప్రాణాలు కాపాడిన వారమవుతామన్నారు. అంతే కాకుండా ఆ కుటుంబాలకు వీధిన పడతాయని, వాటన్నిటిని గమనించి వాహనాలు నడపాలని సూచించారు. మన ప్రాణాలు కాపాడుకోవడంతో పాటు ఎదుటి వచ్చేవారి ప్రాణాలను కాపాడటానికి సహకరించాలన్నారు.అంతేగాకుండా దరఖాస్తు దారులు ఎవరు కూడా మధ్యవర్తులను దళారులను కానీ ఆశ్రయించి మోసపోకుండా నేరుగా పనులను జరిగించుకోవాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాళం సతీష్



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 07 తరంగాలు : ఖమ్మం కార్పొరేషన్‌కు చెందిన కార్పొరేటర్లందరూ మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ ఆధ్వర్యం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాళం సతీష్ ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించాలని ఆకాంక్షంచారు.ఖమ్మం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో చర్చించి, ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఖమ్మం జిల్లాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 07 తరంగాలు : కోడి పందేలు నిర్వహించిన, ఇసుక అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో సత్తుపల్లిలో కోడి పందేలు, జూదం నిర్వహించిన వారిని, అదేవిదంగా ఇసుక క్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారికీ కౌన్సిలింగ్ నిర్వహించి తహసిల్దార్ ఎదుట 17 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని చైనా మాంజాను విక్రయించే దుకాణాలు, గోదాంలు, మార్కెట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షలు, పశువులు, ప్రజలు, ముఖ్యంగా బైక్లపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చైనా మాంజాను విక్రయించడం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.

## పెండింగ్ దరఖాస్తులపై అలసత్వం వద్దు

ఆదిలాబాద్, : రెవెన్యూ శాఖ పరిధిలోని పెండింగ్ దరఖాస్తు లు, భూ సమస్యలు, వివిధ సంక్షమ పథకాలతో సంబంధం ఉన్న వినతులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో కలెక్టర్ సమీక్షంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారుముఖ్యం గా భూ భారతి కింద 60 రోజులకు మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. సదాబైనామా దరఖాస్తులు, అసైన్డ్ భూముల సమస్యలు, రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినతులను క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.

**ఖమ్మం కాల్వవోడ్డు మున్నేరు వంతెన పై కార్లు,**

## ఆటోల రాకపోకలకు అనుమతిట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 07 తరంగాలు : సంక్రాతి పండుగ సందర్బంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్ళే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నేటి నుండి జనవరి 20 వరకు నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు తాత్కాలికంగా అనుమతిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మంలో కేవలం బైపాస్ బ్రిడ్జ్ మీద ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడం వలన సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కాలవొడ్డు మున్నేరు పాత బ్రిడ్జ్ పైన నుండి ఆటోలు, కార్లు కూడా అనుమతించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ గమనించగలరని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్ కొరకు రెండు వైపులా తవ్వి ఉన్నందున ప్రజలు ఇరుకు మార్గంలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలని సూచించారు.

## 18 ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలి రండి

**సిపిఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్**



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 7,(తరంగాలు):

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఛలో ఖమ్మం బహిరంగ సభ కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ అనేక త్యాగాలు చేసి ప్రజలకు హక్కులను సాధించి పెట్టింది. నగరంలో పేద ప్రజల కోసం వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసి పట్టాలు ఇప్పించడం కోసం రాజీలేని పోరాటాలు చేసి లక్ష మంది ప్రజలకు భూమి పై చట్ట బద్ధమైన హక్కు కల్పించింది.ఇంతటి చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ప్రజా పోరాటాలకు కేరాఫ్ అడ్రస్ గా ఎర్రజెండా తప్ప మరొకటి లేదని అన్నారు.పాలకులకు పేద ప్రజలపై చిత్తశుద్ధి లేకపోవడం వలన ఆశించిన మార్పు అభివృద్ధి జరగలేదు. ఈ నేపథ్యంలోశ్రమనే నమ్ముకుని బతుకుతున్న కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తూ యాజమాన్యాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి ప్రజల కోసమే నిలిచిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు.విద్యార్థుల నుండి మొదలుకొని అనేక యువజన, మహిళ, రైతు, బుద్ధి జీవుల హక్కుల కోసం సంఘాలను నెలకొల్పి వారి సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఎనలేని కృషి చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండీ యాకుబ్ పాషా మంద బుచ్చయ్య బుల్లె దూడయ్య ఎండీ జాఫర్ అన్నెపు అజయ్ బుల్లె లింగయ్య హరికృష్ణ బుల్లె సాయులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 7,(తరంగాలు): డిసెంబర్ నెల 30,31, 1వ తారీఖున వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పల్లవి మోడల్ స్కూల్ లో జరిగిన 44వ రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీలలో జాఫర్ గాడ్ మోడల్ స్కూల్ విద్యార్థిని డి.రితిక ఎంపీసీ సెకండ్ ఇయర్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్ తెలియజేశారు. రితికను ప్రిన్సిపాల్ శ్రీకాంత్ శాలువాతో సత్కరించి అభినందించారు. రితిక ఈనెల 8వ తారీఖు నుండి 11 వ తారీకు వరకు మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో జరగబోయే 44వ జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనబోతుంది రితిక ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ మరియు పిఈటిలు బి రాజు, ఏ శ్రీనాథ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులు అభినందించారు.

**శుక్రవారం నుండి**

## మేడారానికి బస్సులు.



మహబూబాబాద్, ప్రతినిధి, జనవరి.07, తరంగాలు:శుక్రవారం రోజు నుండి ప్రసిద్ధిగాంచిన మేడారం శ్రీశ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు మహబూబాబాద్ డిపో నుండి ప్రతిరోజు ఉదయం 6:00 గంటలకు ఎక్స్ప్రెస్ బస్సు ను నడుపుతున్నట్లు, 6 :00గంటలకు బయలుదేరిన బస్సు 9:30 నిమిషాలకు మేడారం చేరుకొని మళ్లీ సాయంత్రం 4:00 గంటలకు బయలుదేరి మహబూబాబాద్ 7:30 గంటలకు చేరుకుంటుందని మహబూబాబాద్ డిపో మేనేజర్ కళ్యాణి, ఒక ప్రకటనలో తెలియజేసినారు. అందుకుగాను ప్రస్తుతం పెద్దలకు 260/ రూపాయలు పిల్లలకు 160/ రూపాయలుగా టికెట్ ఉంటుందని, మహాలక్ష్మి లకు (ఆడవారికి )ఆధార్ కార్డు ద్వారా ఉచిత ప్రయాణానికి అనుమతి ఉంటుందని తెలియజేసినారు. ప్రైవేటు వాహనాల ద్వారా ప్రయాణం ప్రమాదకరం, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సమ్మక్క సారక్క గద్దెల దగ్గరలో దిగి దర్శనానికి వెళ్ళవచ్చు. ఇట్టి సదవకాశాన్ని మహబూబాబాద్ జిల్లా ప్రజలు మరియు ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సులను ఆదరించి ,ఆర్టీసీ బస్సులలో సురక్షతమైన సుఖవంతమైన క్షమమైన ప్రయాణం చేసి శ్రీ శ్రీ సమ్మక్క సారలమ్మ దైవ దర్శనం చేసుకుని అమ్మవార్ల దైవానుగ్రహం పొందాలని డిపో మేనేజర్ కోరారు.

# సంక్రాంతి సెలవులను ప్రతి ప్రవేట్ స్కూలు కచ్చితంగా పాటించాలి

**పాటించని ప్రైవేట్ స్కూల్స్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**ప్రైవేట్ టీచర్స్ కు జరిగే శ్రమ దోపిడీ ని అరికట్టాలి**
**తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం(టి పి టి ఎఫ్)**
**జిల్లా అధ్యక్షులు కొరకొప్పు డిమాండ్.**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 07 తరంగాలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులను ఈనెల 10వ తారీఖు నుంచి 16వ తారీకు వరకు,ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రైవేట్ స్కూల్ పాటించి, అమలుపరచాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టిపిటిఎఫ్ ) జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్రాంతి సెలవులను పాటించటంతో పాటు ,ప్రైవేట్ టీచర్స్ కు జరిగే శ్రమ దోపిడీని అరికట్టాలని, విద్యా శాఖ నిబంధనలను ప్రతి ప్రవేటు స్కూలు పాటించాలని అన్నారు. ట్రస్మా సంఘం పేరుతో ఉండే కొన్ని ప్రైవేట్ స్కూల్స్ సంక్రాంతి సెలవులను పాటించకుండా, స్కూల్స్ నడపాలని చూస్తున్నాయని అట్టి స్కూల్స్ పైన విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లా లో విద్యా శాఖకు చెందిన కొంతమంది అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు మద్దతుగా ఉండి, ప్రైవేటు స్కూల్స్ మనుగడకు సహకరిస్తున్నారని ఇది హేయమైన చర్యని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ప్రైవేట్ స్కూల్లో టీచర్స్ కు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,ప్రభుత్వ సెలవుల ను కచ్చితంగా టీచర్స్ కి వర్తింపజేయాలని ,ఈ సందర్భంగా యాజమాన్యాలకు సూచించారు. ప్రతి ప్రైవేట్ స్కూల్లో అర్హత కలిగిన (ట్రైనింగ్) టీచర్స్ ను ఉద్యోగులుగా తీసుకోవాలని,పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలు కచ్చితంగా కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ టీచర్స్ ను గుర్తించి ,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ,వాటితో పాటు ఆయువు 5 లక్షల రూపాయల జీవిత భీమాను ప్రైవేట్ టీచర్స్ కు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు గణేష్, చౌహన్, సురేష్ ,అవినాష్, ప్రశాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు



కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి. 07, తరంగాలు:బుధవారం కేసముద్రం మండలంలో రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు, ఆగ్రో రైతు సేవ కేంద్రాల ద్వారా కేసముద్రం మండల రైతులకు గ్రామాల వారిగా రైతు భరోసా పోర్టల్ నుంచి రైతుల లిస్టులు ఒకరోజు ముందు గ్రామాలకు పంపించి ఈరోజు 1332 బస్తాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.కేసముద్రం మండల లోని వివిధ యూరియా పంపిణి సెంటర్ల ను మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న పంపిణి విధానాన్ని పరిశీలించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, మాట్లాడుతూ, కేసముద్రం మండలం లో యూరియా పంపిణి సజావుగా జరుగుతుందని రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండలానికి కావలసినటువంటి యూరియా రైతులకు విడతలవారీగా తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందని కావున రైతులు ఎవరు అధైర్య పడవద్దని వారు సూచించారు. పంటలకు అవసరం మేరకు మాత్రమే, యూరియా వినియోగించాలని వారు కోరారు. అధిక మోతాదులో యూరియా వాడకం వలన, పంటలకు, రసం పీల్చే పురుగుల, తెగుళ్ల ఉధృక్తి,ఎక్కువ అవుతుందని, భూసారం దెబ్బ తింటుందని, భూములు చౌడుగా మారుతుంది, నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఎక్కువ అవుతుందని, కావున రైతులు పంటలకు, మోతదుకు మించి పంటలకు యూరియా వినియోగించవద్దని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి బి వెంకన్న, పోలీసు శాఖ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు, ఏ ఆర్ ఎస్ కె నిర్వాహకులు వ్యవసాయ విస్తరణ అధికారులు జిపిఓ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం.. అభినందనీయం

**తహశీల్దార్ రమేష్ బాబు,ఎస్ఐ మాలోత్ సురేష్**



నర్సింహులపేట 07 తరంగాలు ఆలయ నిర్మాణం అభినందనీయమని నర్సింహులపేట తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్ఐ సురేష్ అన్నారు. నర్సింహులపేట గ్రామ శివారులో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చలిమల్ల యాదగిరి ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా కాంక్రీటు పనులను బుధవారం ప్రారంభించారు. ఈసంద ర్భంగా తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్ఐ మాలోత్ సురేష్ మాట్లాడుతూ.. గౌడ సంఘం అధ్యక్షునిగా ఉంటూ తన సొంత ఖర్చులతో ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమ అబశ్రీశ్రీని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెదమామూల యాకయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్, ఉప సర్పంచ్ కాస యాకయ్య, వార్డు సభ్యులు కొంపల్లి యాకయ్య, గౌడ సంఘం నాయకులు గండి సురేష్, గంధసిరి రమేష్, గుండగాని వెంకన్న, దుబాకుల వెంకన్న, దోమల యాదగిరి, గుర్రం వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు కొండబత్తిని జగదీశ్వర్, నకరకంటి శివప్రసాద్, మద్ది శేఖర్, కల్లెడ రమేష్, తదితరులు ఉన్నారు.

## నేనున్నాను అనాధ శరణాలయంలో పనులు దుప్పట్ల పంపిణీ

**ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 07 తరంగాలు : ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సంఘం తరపున బుధవారం ఖమ్మం శ్రీనివాస్ నగర్ లో ఉన్న నేను ఉన్నాను అనాథ శరణాలయం లో వృద్ధులుకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ వెంపటి వెంకటేశ్వరుసూచన మేరకు సంఘం అధ్యక్షుడు ఉపేందర్ అధ్యక్షుడు నూనావత్ కిషన్ ఆధ్వర్యంలో సెక్రటరీ ఎస్ కె .జాఉపాధ్యక్షుడు పాషా భద్రం రామ్మూర్తి కోశాధికారి సైదులు జాయింట్ సెక్రెటరీ నర్సిరావు ఈసీ మెంబర్స్వడ్ల కొండ శ్రీను గట్ల అంజయ్యసంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించడం జరిగిందిసంఘం తరుపున పేరు పేరు నా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ముగిసిన కేసముద్రం మండల్ బ్లాక్ లెవెల్ క్రీడలు

**మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగకరం ప్రిన్సిపాల్ పరిమీ నవీన్**



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి. 07, తరంగాలు :మేరా యువ భారత్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన కేసముద్రం బ్లాక్ లెవెల్ క్రీడలు మోడల్ స్కూల్, కళాశాలలో నిర్వహించారు, ఈ క్రీడలో బాలుర కబడ్డీ విభాగంలో తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల, విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పరిమి నవీన్, మాట్లాడుతూ, నిజ జీవితంలో క్రీడలు ఎంతో దోహదపడతాయని మానసికంగా శారీరకంగా దృఢత్వాన్ని పెంపొందించడానికి' క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అలా చేసినప్పుడే భవిష్యత్తులో ముందడుగు వేస్తారున్నారు. మేరా యువ భారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ ధరావత్ రాజేందర్ నాయక్, కామ రాము, మరియు ఫిజికల్ డైరెక్టర్ లలిత, నరసయ్య, శ్రీదేవి, పూర్ణ, శ్వేత,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లి గ్రామ అభివృద్దే లక్ష్యం

**సర్పంచ్ అంకునారమ్మ సురేందర్**



కల్వకుర్తి. జనవరి 7. తరంగాలు ప్రతినిధి.పోల్కంపల్లి గ్రామ అభివృద్దే లక్ష్యమని సర్పంచ్ అంకు నారమ్మ సురేందర్ అన్నారు.వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో సర్పంచ్ అంకు నారమ్మ సురేందర్ ఆధ్వర్యంలో వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ మీసాల అరుణ పరుశరాములు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని,రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడానికి ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగాతెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తాడేం రేణుక రవి, సయ్యద్ నిజాముద్దీన్,నరేందర్ గౌడ్ అంకు రాములు, జూపల్లి జంగయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది ఎలక్ట్రిషన్ నరేందర్,సాల్వాదిలింగామయ్య,బక్కయ్య, మహేష్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లకు సన్మానం



చెన్నారావుపేట,జనవరి 7, తరంగాలు: చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోని పల్లె దవాఖానలో నూతన సర్పంచులను డాక్టర్ వినోద్,పరిశుద్ధత ప్రభుత్వ దావకాన సూపర్వైజర్ సువార్త ఆధ్వర్యంలో ఘనంగా బొకేలు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్ మాట్లాడుతూ ప్రజలు మాపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలు తో కలిసి గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, జీడిగడ్డ తండా సర్పంచ్ బానోతు వినోద లాల్ సింగ్, ఉప్ప సర్పంచ్ మంతుర్తి అన్వేష్, భూక్య హరీష్, ఏఎన్ఎం రమ, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మ, ఆశ వర్కర్లు ఎం. లత, యండి షాహిదా, ఎన్. లత, డి. రాజమణి, యుండి. ఆయేషా, జి రూపావతి తదితరులు పాల్గొన్నారు.



# జీవో నెంబర్ 252 సవరించాలి

**తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి టియుడబ్ల్యూజే హెచ్ 143 వినతి**



మహబూబాబాద్,ప్రతినిధి, జనవరి.07,తరంగాలు:జర్నలిస్టుల గుర్తింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 252 ను అశాస్త్రీయంగా తీసుకురావడంతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ˉబ఼ఝఱ ఫ్ర-143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య కో కన్వీనర్ గాడి పెల్లి శేఖర్అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి కి బుధవారం వినతి పత్రం సమర్పించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం జర్నలిస్టులకు రెండు రకాల కార్డులు మంజూరు చేయడం సరైంది కాదన్నారు.రిపోర్టర్ అక్రిడేషన్ కార్డులు, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు ఇవ్వాలని జీవో నెంబర్ 252 సవరించి పాత పద్ధతిలో కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హనుమండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాజకుమార్, గుంటి శ్రీధర్, సీనియర్ జర్నలిస్టులు చందర్, అంబాల కుమార్, వెంకటేశ్వర్లు, యాకయ్య, జాకీర్ హుస్సేన్, ఆలీం పాషా, పసునూరి యాకయ్య, నవీన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి శుభోదయ2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్**



పాలేరు ఆర్సీ,07జనవరి ( తరంగాలు):తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్ నేటి శుభోదయ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులు, ఎస్సై కూచిపూడి జగదీష్, తిరుమలాయపాలెం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసలాది సత్యనారాయణ, గాదరి వెంకన్న నేటి శుభోదయ మండల రిపోర్టర్, కానిస్టేబుల్ రామ్మూర్తి, మద్దెల పల్లి మార్కెట్ డైరెక్టర్ జడల నగేష్, మందడి ఇజ్రాయిల్, గొర్రెపాటి రమేష్, గొర్రెపాటి వీరస్వామి, తిరుమలాయపాలెం మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యులు, శ్రీశైలం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ మాలోత్ సురేష్‌ను కలిసిన సర్పంచ్ భూక్య వీరు నాయక్



నర్సింహులపేట 07 తరంగాలుమండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం ఎస్ఐ మాలోత్ సురేష్ ని గోల్ బోడుక తండా సర్పంచ్ భూక్యా వీరు నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఎస్ఐ మాలోత్ సురేష్ ని సర్పంచ్ భూక్యా వీరు, ఉపసర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సత్కరించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు అవసరమైన సహాయ సహకారాలు గ్రామ పంచాయతీ నుండి తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా ఎస్ఐకి సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్, బాలాజి, శంకర్, బాషా, వెంకన్న, బురో వీరన్న, బద్రు దేవుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ ప్రకారం ఆసరా పెన్షన్ల పెంచాలి.

**కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐదు సీట్లకు పోటీ. -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు**



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,జనవరి. 07, తరంగాలు:కేసముద్రం సిపిఎం పార్టీ కార్యాలయంలో నీరుటి జలంధర్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు పాల్గొని మాట్లాడుతూశాసనసభ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్లు 2వేల నుండి 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లు 4వేల నుండి 6 వేలకు పెంచాలని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయాలని, మహిళలకు నేలకు 2500, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు కూలి బందు ఇస్తానన్నారు, అమలు చేయాలని,బీసీల కు జనాభా ప్రతిపదిక గా 42% రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు వాగ్దానలు నెరవేర్చాలని,ఇతర సంక్షమ పథకాలను కూడా వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక వాగ్దానాలు చేశారని రెండు సంవత్సరాలు గడిచిన వాటిని అమలు చేయలేదని ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని కోరారు. లేనిచో కాబోయే కాలంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కేసముద్రం మున్సిపాలిటీలో సిపిఎం పార్టీ ఐదు స్థానాలకు పోటీ చేయడానికి సన్నద్ధం అవుతుందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం చూస్తూ సిపిఎం పార్టీకి ప్రజలు మద్దతుఇవ్వాలని కోరారు. వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాదం దాడులను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని మధురై దంపతుల వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేనిపాపారావు మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, బొబ్బాల యాకుబ్ రెడ్డి, అల్లుగొండ సావిత్ర, జాటోత్ వెంకన్న,సోమరపు ఎల్లయ్య, చందా వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ గా బాధ్యతలు స్వీకరించిన జూలూరు రమేష్ బాబు

కల్వకుర్తి.జనవరి 7. తరంగాలు ప్రతినిధి.

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ సర్వీసెస్ గా జూలూరు రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు నుండి నియామక పత్రం అందుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న వాసవి క్లబ్ సేవలనుబలోపేతం చేసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాలకు సేవలు అందించే విధంగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతామన్నారు. వివిధ దేశాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలోసేవలుకొనసాగుతున్నవి అని చెప్పారు. ఎన్నో అవార్డులు సాధించి సేవలకు వన్నెతెచ్చిన ఘనత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ది అని ఆయన అన్నారు. సైనికుల సంక్షమం నిధి కోసం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు 25 లక్షల చెక్కు అందించామన్నారు.ఈ సంవత్సరం నూతనఅధ్యక్షునిఆధ్వర్యంలోవిభిన్నకార్యక్రమాలుచేపట్టిసామాజికసేవాకార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లి మరిన్ని అవార్డులు సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం పనిచేస్తామని జూలూరు రమేష్ బాబు, రాజేశ్వరి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.సందర్భంగా రమేష్ బాబు దంపతులను శాలువాలతో పలువురు ఘనంగా సత్కరించారు.





# అంగన్ వాడీ కేంద్రంలో ఏకరూప దుస్తులు అందజేత..

పాలేరు ఆర్సీ,07 జనవరి ( తరంగాలు) : అబశ్రీశ్రీ అంగన్ వాడీ కేంద్రాలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని బొడియ తండ సర్పంచ్ బొడ వీరు అన్నారు. గ్రామపంచాయతీలో బుధవారం సర్పంచ్ వీరు, ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, సెక్రెటరీ పి.నాగరాజు, స్కూల్ హెచ్ఎం ఆధ్వర్యంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచులకు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాల బలోపేతంలో భాగంగా విద్యార్థులందరూ ఏకరూప దుస్తులతో ఉండాలనే ఉద్దేశంతో యూనిఫాం అందించిందని తెలిపారు. గ్రామంలోని పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. విద్యార్థులకు మానసిక ఆనందం కోసం అనేక రకాల ఆటలు, పాటలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల పిల్లలకు పాఠశాల అంటే భయం పోతుందని తెలిపారు. ప్రాథమిక దశలో వారికి విద్యాబోధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్పలత, బొడియాతండ సర్పంచ్ బొడ వీరు, ఉప సర్పంచ్ ఉష, అంగన్వాడి టీచర్లు అనురాధ, వహీదా బేగం,కళ్యాణి, సరోజినీ,సునిత హెల్పర్ , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఆహార కల్తీ.. హత్యాయత్నమే

ప్రజారోగ్యంతో చెలగాటమాడితే పీడీ యాక్ట్



హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 7 (విజయక్రాంతి): ఆహారాన్ని కల్తీ చేయడం హత్యాయత్నంగానే పరిగణిస్తామని, ప్రజారోగ్యంతో చెలగాటమాడితే పీడీ యాక్ట్ తప్పదని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆహార భద్రతా విభాగం ఉన్నతాధికారులతో సీపీ సజ్జనార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులపై కేసులు పెట్టి చేతులు దులుపుకోవడం కాకుండా, కల్తీకి మూలమైన తయారీ కేంద్రాలు, గోదాములపైనే దాడులు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.దీనికోసం ప్రత్యేకంగా పోలీస్, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కూడిన స్పెషల్ టీమ్స్ ను రంగంలోకి దించుతున్నట్లు సీపీ ప్రకటించారు. వ్యాపారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీపీ స్పష్టం చేశారు. కల్తీ కేసుల్లో ఒకసారి పట్టుబడితే జరిమానాతో సరిపెట్టమని, పదే పదే అదే తప్పు చేస్తే వారి వ్యాపార లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయిస్తామని వార్నింగ్ ఇచ్చారు. కల్తీ జరుగుతున్న ట్లు అనుమానం వస్తే వెంటనే సమాచారం అందించేందుకు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి ప్రత్యేక వాట్సాప్ లేదా టోల్-ఫ్రీ నంబర్‌ను తీసుకువస్తున్నట్లు సీపీ తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో నూతన దుస్తులు పంపిణీ



చెన్నారావుపేట, జనవరి 7, తరంగాలు: చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడీ సూపర్వైజర్ రాధా నూతన దుస్తులను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలను ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచ్లు, ఏఎన్ఎం ఆశ వర్కర్లు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల సందర్బంగా వ్యాసరచన పోటీలు

**జిల్లా స్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ద్రాక్షయని**

చెన్నారావుపేట, జనవరి 7, తరంగాలు: రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండల స్థాయి వ్యాసరచన పోటీలు ఎంఆర్సి చెన్నారావు పేటలో మండల విద్యాధికారిని బైరి సరళ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులు ఇట్టి వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు.ఈపోటీలలో ప్రభుత్వ పాఠశాలల నుండి చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని సిహెచ్ ద్రాక్షయని మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనది. గైడ్ టీచర్లుగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సుందర్ మరియు హంస రామ కృష్ణ వ్యవహరించారు. ద్రాక్షయని మరియు గైడ్ టీచర్లను హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు రాగి శశిధర్, మొగిలి, మాధవి, సతీష్ కుమార్, రమాదేవి మరియు క్రాఫ్ట్ టీచర్ ఇందిర అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా విజేతగా నిలవాలని సూచించారు.



## స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం



ముషీరాబాద్, జనవరి 7, తరంగాలు: భోలక్‌పూర్ డివిజన్ గుల్షన్ నగర్‌లోని అంజుమన్ ఫంక్షన్ హాల్ పక్కన గల మునీర్ స్క్రాప్ గోదాంలో బుధవారం రాత్రి 9:30 గంటలకు ప్రమాదవశత్తు మంటలు అంటుకున్నాయి. దట్టమైన పొగలతో మంటలు ఎగిసిపడడంతో వరుసగా ఉన్న గోదాముల్లో మరో ఆరు స్క్రాప్ గోదాములకు అంటుకున్నాయి. రెండు ఫైరింజన్లు, రెండు హైడ్రా టీమ్‌లు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. అగ్ని ప్రమాదం వల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికంగా అంధకారం నెలకొంది. ముషీరాబాద్ సిఐ రాంబాబు, డి ఐ నజీమొద్దీన్, ఎస్సైలు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

**గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల బెంచ్‌ల కోసం**

## 25000 ఉప్పల చారిటబుల్ టస్ట్ ఆర్థిక సహాయం.



కల్వకుర్తి.జనవరి 7. తరంగాలు ప్రతినిధి.

తలకొండపల్లి మండలం పాతకోట తండ గ్రామపంచాయతీలో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో 1వ తరగతి నుంచి 5వ తరగతి పిల్లలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జడ్పిటిసి,ఉప్పల వెంకటేష్ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్లో పిల్లలకి కూర్చోవడానికి బెంచీల కోసం ఉప్పల వెంకటేష్ 25000 ఇవ్వడం జరిగింది.గ్రామ యువకులు, పెద్దలు రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ కికృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మా నాయక్,ఉప సర్పంచ్ గోపి నాయక్, వార్డ్ మెంబర్. శ్రీను నాయక్, యూత్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, ఉమ్లి నాయక్, తావుర్య నాయక్,గోపాల్ నాయక్, దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 13 నుంచి 15 వరకు పతంగుల పండుగ

**పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**




హైదరాబాద్, : హైదరాబాద్‌ను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఏటా కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, ఈ సారి జనవరి 13- తేదీ వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌడ్స్‌లో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నామని తెలిపారు. 13 తేదీల్లో గచ్చిబౌలిలో డ్రోన్ షో నిర్వహిచబోతున్నామని చెప్పారుబుధవారం సచివాల యంలో మీడియాతో మంత్రి జూపల్లి మాట్లాడారు. కైట్ ఫెస్టివల్‌లో 19 దేశాలకు చెందిన 40 మంది పాల్గొంటారని, డ్రోన్ షోలో భాగంగా అత్యాధునిక ఎల్ఈడీ డ్రోన్లతో గగనతల విన్యాసాలు ఉంటాయని, తెలంగాణ పర్యాటక ప్రాంతాల డిజిటల్ ప్రదర్శన ఉంటుందని చెప్పారు. 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. ఈ ఈవెంట్స్‌కు అందరూ రావాలని పిలుపునిచ్చారు. పర్యాటక రంగా న్ని బలోపేతం చేస్తున్నామని ప్రకృతి సంపదను ప్రజలకు దగ్గర చేస్తున్నామన్నారు.

# పోలవరాన్ని రాష్ట్రానికి వరంగా మార్చడమే లక్ష్యం: సీఎం చంద్రబాబు

- **క్షత్ర స్థాయిలో పరిశీలించిన ప్రాజెక్టు పనుల పురోగతి**
- **12 నెలల్లో ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలని ఆదేశం**
- **2027 డిసెంబర్ నాటికి పోలవరం వినియోగంలోకి**

పోలవరం, జనవరి 7. తరంగాలు:

రాష్ట్రానికి జీవనాడిగా నిలిచే పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని క్షత్ర స్థాయిలో పరిశీలించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు సైట్ వద్ద మంత్రులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు పనులను గాడిన పెట్టి వేగవంతం చేయడంతో ఇప్పటి వరకు 87 శాతం మేర సివిల్ పనులు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు.మిగిలిన సివిల్ పనులతో పాటు ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం, ఆర్ అండ్ ఆర్ (రెసెటిల్‌మెంట్ అండ్ రిహాబిలిటేషన్) పనులను 12 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నిర్వాసితుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తూ వారికి న్యాయం చేయాలని సూచించారు. పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని స్పష్టం చేశారు.2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు అన్ని పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చి రైతుల సాగునీటి కష్టాలను పూర్తిగా తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు నాయుడు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో, పరస్పర సహకారంతో పోలవరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత వరంగా మార్చుతామని సీఎం ధీమా వ్యక్తం చేశారు



# చదువే పేదరిక నిర్మూలనకు ప్రధాన ఆయుధం

▸▸ ఈ రోజు ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు లభించిందంటే అది రాజ్యాంగం వల్లే సాధ్యం ▸▸ యువత దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి ▸▸ ప్రస్తుత విద్యార్థులే ఫ్యూచర్ ఇండియా ▸▸ సోషల్ మీడియ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి ▸▸ విద్యార్థుల భవిష్యత్ వారి చేతుల్లోనే ఉంది ▸▸ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ▸▸ వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య







వరంగల్ ప్రతినిధి, జనవరి 7,తరంగాలు : చదువే పేదరిక నిర్మూలనకు ప్రధాన ఆయుధమని, సమాన హక్కులు అందించే శక్తి ఒక్క చదువుకే ఉందని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.హనుమకొండలోని పింగళి మహిళ డిగ్రీ కళాశాలలో భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) నిర్వహించిన వందేమాతరం 150వ వార్షికోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సీబీసీ ఏర్పాటు చేసిన వందేమాతరం భారత రాజ్యాంగ చరిత్ర తెలియజేసే ఫోటో ఎగ్జిబిషన్ ను ఎంపీ ప్రారంభించి సందర్శించారఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే ఈ రోజు ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు లభించిందని, ఈ గొప్ప అవకాశాన్ని దేశానికి అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజల్లో దేశభక్తిని రగిలించిన మహత్తర ప్రేరణగా నిలిచిందని తెలిపారు. దేశ స్వాతంత్ర్య సాధన కోసం అనేక మంది వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. యువత దేశ చరిత్రను తెలుసుకొని, దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. భారతదేశం సర్వమత సమ్మేళనమని, మన దేశం సంస్కృతిఉసాంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. సరోజిని నాయుడు, దుర్గాబాయి దేశ్‌ముఖ్ వంటి మహిళా నాయకుల సేవలను స్మరించుకుంటూ, ప్రతి విద్యార్థిని రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మిబాయిలను స్ఫూర్తిగా తీసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. మహిళలు విద్యతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లో మరింత ముందుకు రావాలని అన్నారు. ప్రస్తుత విద్యార్థులే భవిష్యత్ ఇండియా అని పేర్కొన్న ఎంపీ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారఅలాగే సోషల్ మీడియ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, తమ భవిష్యత్ తమ చేతుల్లోనే ఉందని, చదువుపైనే పూర్తి నియంత్రణ ఉండాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో చురుకుగా పాల్గొనాలని, అప్పుడే దేశభక్తి, ఐక్యత, సమానత్వ విలువలతో కూడిన సమగ్ర ప్రతిభ వికసిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి బి సి అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

## డిసిసి అధ్యక్షుడిగా ఇనుగాల వెంకటరామిరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరణ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు**





హన్మకొండ ప్రతినిధి, జనవరి 07,తరంగాలు : హన్మకొండ డిసిసి అధ్యక్షుడిగా ఇనుగాల వెంకటరామిరెడ్డి ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల సమాచార శాఖల,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవ రెడ్డి,రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గత 15 సంవత్సరాలుగా హన్మకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన మాజీ డిసిసి అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డికి ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ,హన్మకొండ డిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఇనుగాల వెంకటరామిరెడ్డి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షన నిలబడే పార్టీ అని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ రియాజ్, మేయర్ సుధారాణి, టిపిసిసి ఉపాధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ ఇంచార్జిలు, నియోజకవర్గ ఇంచార్జిలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు భాషలో ఛార్జ్‌షీట్

- మాతృభాషలోనే అభియోగపత్రం దాఖలు చేసిన దుండిగల్ హెడ్ కానిస్టేబుల్
- సామాన్యులకు అర్థమయ్యేలా న్యాయ ప్రక్రియకు నూతన దారి
- రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంసలు



హైదరాబాద్, జనవరి 7,తరంగాలు :

పోలీసు దర్యాప్తు, కోర్టు ప్రక్రియలంటే ఇప్పటికీ ఎక్కువగా ఇంగ్లీష్‌కే పరిమితమవుతున్న నేపథ్యంలో, తెలంగాణ పోలీస్ శాఖలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. సామాన్యులకు సులభంగా అర్థమయ్యేలా మాతృభాష తెలుగులోనే అభియోగపత్రం (ఛార్జ్ షీట్) దాఖలు చేసి దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ స్వరూప ప్రశంసలందుకుంటున్నారు.ఇంగ్లీష్ పరిజ్ఞానం లేని బాధితులు, నిందితులు కూడా కేసు వివరాలను సులభంగా అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతో, 2025లో రెండు కేసులకు సంబంధించిన దర్యాప్తు నివేదికలను పూర్తిగా తెలుగులోనే సిద్ధం చేసి మేడ్చల్ కోర్టులో సమర్పించడం విశేషంగా నిలిచింది. ఇది పోలీస్ వ్యవస్థలో భాషా సంస్కరణలకు నాంది పలికిన చర్యగా భావిస్తున్నారు.దర్యాప్తులో భాగంగా ఒక మిస్సింగ్ కేసును వేగంగా ఛేదించి, తల్లిఉబిడ్డలను క్షమంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించడం ద్వారా స్వరూప తన కర్తవ్యనిబద్ధతను చాటుకున్నారు. సత్వర న్యాయం, బాధితుల పట్ల మానవీయ దృక్పథం పోలీస్ విధుల్లో ఎంత కీలకమో ఆమె చర్యలు స్పష్టం చేశాయి.ఈ వినూత్న ప్రయత్నానికి సహకరించిన శంకర్ రెడ్డి మార్గదర్శకత్వంతో తెలుగులో అభియోగపత్రాలు దాఖలయ్యాయి.



తెలంగాణ రాష్ట్ర అధికార భాషలో దర్యాప్తు పూర్తి చేసినందుకు గాను, బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ అధికారి శిఖా గోయల్ చేతుల మీదుగా స్వరూపకు ప్రశంసలు అందాయి.తెలుగులో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన ఈ ప్రయత్నం, న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ఒక కీలక అడుగుగా అధికారులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో మరిన్ని కేసుల్లో మాతృభాష వినియోగం పెరగాలని, ఇది పోలీస్ శాఖలో ఒక ఆదర్శంగా నిలవాలని పలువురు ఆకాంక్షస్తున్నారు

## ఇల్లంద కాకతీయ పాఠశాలలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు

**గోడిశాల రామ్ సాయి జ్ఞాపకార్థం ఈనెల 9వ తేదీన కాకతీయ పాఠశాల ప్రాంగణంలో నిర్వహణ**

**పాఠశాల కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాసులు**

వర్ధన్నపేట, జనవరి 07, తరంగాలు: వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో క్రీస్తు శేషులు రామ్ సాయి జ్ఞాపకార్థం 3వ ఇంటర్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ఈనెల 9వ తేదీ శుక్రవారం రోజున నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాసులు తెలిపారు. సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో కాకతీయ పాఠశాల వేదికగా నిర్వహిస్తున్నమన్నారు. ఈ పోటీలలో దాదాపు 800 మంది విద్యార్థులు,30 మందికి పైగా కరాటే మాస్టర్స్ పాల్గొననున్నారు. వీరందరికీ పాఠశాల తరఫున భోజన వసతి కూడా ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాభిమానులు, పోషకులు,




తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని గొడిశాల శ్రీనివాసులు తెలియజేశారు.

## రాహుల్,రేవంత్ లకు క్షమాపణ చెప్పకుంటే కేటీఆర్ ను అడ్డుకుంటాం

**టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**



హైదరాబాద్, జనవరి 07,తరంగాలు : కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమర్యాదగా మాట్లాడటాన్ని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. పార్టీకి ఎంత నష్టం జరిగినా సరే అని పట్టుబట్టి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని, లేకుంటే ఇవాళ నీ పరిస్థితి, నీ కుటుంబం పరిస్థితి ఏంటని కేటీఆర్ ను సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో కొత్త రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ తో మీకు అప్పజెప్పితే... పదేండ్లు కుటుంబంలో అందరూ రాబందుల్లా పీక్కుతిని, లక్షల కోట్లు దోచుకొని, నేడు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని బండి దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పాలనలో కాంట్రాక్టర్లకు బకాయి పడ్డ 60 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజా నినాదమైన నిధులు, నీళ్లు, నియామకాలను మీరు ఎగ్గొడితే... ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని, వాటితో పాటుగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నదని బండి అన్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవడంలో, కృష్ణా జలాలను ఉపయోగించుకోవడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని సీఎం రేవంత్ రెడ్డి అనడంలో తప్పేమీ లేదన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడితే పారిపోయింది మీరు, మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులేనని బండి సుధాకర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి అటెండెన్స్ కోసమే వచ్చారు తప్ప, తెలంగాణ ప్రయోజనాల కోసం కాదన్నారు. మీ అవకాశవాదం గురించి, దోపిడీ దందాల గురించి స్వయంగా మీ చెల్లెలు కవిత రాష్ట్రం అంతటా చెబుతుంటే, తేలు కుట్టిన దొంగల్లా కుటుంబం అంతా కలుగులో ఎందుకు దాక్కున్నారు? అని బండి సుధాకర్ కేటీఆర్ ను ప్రశ్నించారు. దమ్ముంటే కవిత ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ దొంగలను కలుగుల్లోంచి బయటకు లాగి, దోచుకున్న సొమ్మును ప్రజల ఎదుట కక్కిస్తామన్నారు.అలాగే రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని, లేకుంటే కేటీఆర్ ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకుంటాయని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు.

## సర్పంచ్ శారదా సోము కృషి అభినందనీయం

**ల్యాబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు**

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 07,తరంగాలు: వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామ సర్పంచ్ మన్నూరు శారదా సోము అందిస్తున్న సహకారం తీసుకుంటున్న చొరవ అభినందనీయమని వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు కొనియా డారు. సర్పంచ్ శారదా సోము పాఠశాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల మనుగడకు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ల్యాబర్తి పాఠశాల బలోపేతానికి సర్పంచ్ చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.ప్రజా చైతన్యం: పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచడానికి సర్పంచ్ గ్రామ ప్రజలను ప్రోత్సహిస్తూ, తగిన చొరవ తీసుకోవాలని



కోరారు.నాణ్యమైన విద్య: ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను, నాణ్యమైన విద్యను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ల్యాబర్తి ఉప సర్పంచ్ గంగరాజు, పాఠశాల ఇన్-ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు హరిలాల్, వెంకటస్వామి,నాగరాజు, రఘువీర్, శివకుమార్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అనాధ పిల్లల సామూహిక పుట్టినరోజు వేడుకలు

## బాలికల విద్యఉమహిళా సాధికారతపై అవగాహన సభ-అనాధ పిల్లలకు అండగా బాలవికాస స్వచ్ఛంద సంస్థ-రోషెల్లా హైస్కూల్‌లో భావోద్వేగ క్షణాలు

వర్ధన్నపేట ప్రతినిధి,జనవరి 07, తరంగాలు: బాలవికాస సెంటర్ ప్రాంగణంలో అనాధ పిల్లల సామూహిక పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలికల విద్య, మహిళా సాధికారత లక్ష్యంగా వర్ధన్నపేట మండలంలోని బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెనడా నుంచి వచ్చిన ముఖ్య అతినిధులు ప్రతినిధులు విద్యార్థినులు, ఉపాధ్యాయులు, మహిళా విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కెనడా ప్రతినిధులను బాలవికాస సభ్యులు పూలతో ఘనంగా స్వాగతించారు. సభలో మాట్లాడిన వక్తలు తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లల భవిష్యత్తు కోసం బాలవికాస సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సమాజంలో గౌరవంగా జీవించే అవకాశాన్ని కల్పిస్తూ 'మేమున్నాం' అనే ధైర్యాన్ని అనాధ పిల్లలకు అందిస్తున్న బాలవికాస ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కెనడా సోలార్ డైరెక్టర్ గూడె గణేష్ రెడ్డి మాట్లాడుతూ, బాలవికాస మహిళా విభాగం ద్వారా మహిళా విద్య, హ్యూమానిటేరియన్ అండ్ సీనియర్ ప్రోగ్రామ్‌ల కింద అమలు చేస్తున్న పథకాలను వివరించారు. బాలికల అభివృద్ధి కోసం సంస్థ చేపడుతున్న చర్యలు సమాజానికి దిశానిర్దేశకమని తెలిపారు.సభలో బాలవికాస సంస్థ ద్వారా లబ్ధి పొందుతున్న అనాధ పిల్లలు తమ అనుభవాలను పంచుకోవడం ప్రతి ఒక్కరి హృదయాన్ని చలింపజేసింది. ఉన్నత విద్యనభ్యసించి భవిష్యత్తులో తాము స్థిరపడిన తర్వాత తమలాంటి అనాధ పిల్లలకు సహాయం చేయడమే తమ బాధ్యతగా భావిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెనడా సంస్థ ప్రతినిధులు అనాధ పిల్లల చేత కేక్ కట్ చేయించి వారితో కలిసి









ఆనందంగా గడిపారు.అనంతరం కెనడా విద్యార్థులు మహిళలు, విద్యార్థులతో కలిసి నృత్యం చేశారు. బాలవికాస ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గోపీ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వర్ధన్నపేట ప్రాంతంలో విద్య, మహిళా అభివృద్ధి రంగాల్లో సంస్థ నిరంతర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రోషెల్లా హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు, బాలవికాస సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సెంటర్ మేనేజర్ పి.రాణి, పి.స్వాతి, కె.అశ్విత, ఎం.చంద్రశేఖర్, ఆర్.జ్యోతి తదితర టీం సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు



# జమ్మికుంటకు క్రీడా మౌలిక వసతుల వరం

## - డిగ్రీఉపీజీ కాలేజీ స్థలంలో స్టేడియం, సింథటిక్ ట్రాక్- కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.6.5 కోట్ల నిధుల మంజూరు- త్వరలో టెండర్లు, పనుల ప్రారంభం

జమ్మికుంట,జనవరి 07, తరంగాలు: జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీ స్థలంలో స్టేడియం, సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.6.5 కోట్ల నిధులు మంజూరు చేయడంతో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ స్థానిక ఆర్డీవో, తహసీల్దార్, కాలేజీ ప్రిన్సిపాల్‌తో కలిసి ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేడియం నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సూచనలు, అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు క్రీడల్లో మెరుగైన అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా



మాటలకే పరిమితమైన ప్రభుత్వం కాదని, నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వమని స్పష్టం చేశారు. స్టేడియం, సింథటిక్ ట్రాక్ కోసం ప్రతిపాదనలు అందిన వెంటనే కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.నిధులు మంజూరైన నేపథ్యంలో త్వరలోనే




టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే జమ్మికుంట ప్రాంతంలో క్రీడా సంస్కృతి మరింత బలోపేతం అవుతుందని, యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపేందుకు ఇది దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి



వరంగల్, జనవరి : జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పట్టణాల పరిధిలో ముసాయిదా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ 31న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి అన్ని మున్సిపాలిటీల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపారని గుర్తు చేశారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, వాటిని పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజేపీ నుండి హరిశంకర్, ఏఐఎంఐఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, వైఎస్సార్ సిపి నుంచి రజనీకాంత్, టిడిపి నుంచి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## మండల అధికారులను కలిసిన వడ్లకొండ సర్పంచ్ డెక్క సునీత-కుమార్



పర్వతగిరి, జనవరి 07,తరంగాలు : పర్వతగిరి మండల అధికారులను వడ్లకొండ సర్పంచ్ డెక్క సునీత-కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. పర్వతగిరి తహసిల్దార్ జి.వెంకట స్వామి, ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్, ఏపీఓ సుశీల్ కుమార్ లను వారి వారి కార్యాలయాలలో మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ తో కలిసి వడ్లకొండ గ్రామ నూతన సర్పంచ్ డెక్క సునీత-కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల అధికారులు వడ్లకొండ గ్రామ నూతన సర్పంచ్ డెక్క సునీత-కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దాడి సదానందం, రవికుమార్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు



## తహసిల్దార్ వెంకటస్వామి, ఎస్ఐ ప్రవీణ్ ను కలిసిన నూతన సర్పంచులు








పర్వతగిరి, జనవరి 07,తరంగాలు: పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి,ఎస్ ఐ ప్రవీణ్ లను గుగులోత్ తండా, మాల్యా తండా గ్రామాల నూతన సర్పంచ్‌లు గుగులోత్ గమ్మి, భుక్య మంజుల మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం పర్వతగిరి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటస్వామిని, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ ఐ ప్రవీణ్ ను,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ను గుగులోత్ తండా, మాల్యా తండా గ్రామాల నూతన సర్పంచ్‌లు గుగులోత్ గమ్మి, భుక్య మంజుల మర్యాదపూర్వకంగా కలిసి శలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల అధికారులు నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామఅబశ్రీశ్రీల కాంగ్రెస్ పార్టీ అధ్యఅబశ్రీశ్రీక్షలు, సీనియఅబశ్రీశ్రీర్ నాయఅబశ్రీశ్రీకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

హనుమకొండ టౌన్, జనవరి 07,తరంగాలు: : ఆసియాలోనే అతిపెద్ద గిరిజనుల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కోసం జనవరి 25 నుండి 31 తేదీలలో నిర్వహిస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సోమవారం వరంగల్ లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలోమన్, జాతర 2026 సందర్భంగా రాష్ట్రంలోని అన్ని డిపోలకు చెందిన సేఫ్టీ డ్రైవింగ్ ఇన్ స్ట్రక్టర్లు, సేఫ్టీ వార్డెన్ లకు ప్రయాణికుల పట్ల, భద్రత, ట్రాఫిక్ నియంత్రణలపై కీలక సూచనలు తెలియజేశారు. జాతర విధులకు నియమించబడే డ్రైవర్లు, కండక్టర్లు తప్పనిసరిగా పాటించేల నిరంతర పర్యవేక్షణ చేయాలి.




# మేడారం మహా జాతర ఏర్పాట్ల పరిశీలన

**- భద్రత, మౌలిక సదుపాయాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు- మంత్రి సీతక్క**



మేడారం, జనవరి 07,తరంగాలు: :ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్కఉసారలమ్మ మహా జాతర ఏర్పాట్లను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళాఉశిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. జాతరకు తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జాతర ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, రవాణా మార్గాలు, క్యూ లైన్లు వంటి మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ నిర్వహణపై ముందస్తు ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు.ఈ నెల 18న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మేడారం పర్యటన సందర్భంగా నిర్వహించే సభకు అవసరమైన వేదిక, విద్యుత్, శబ్ద వ్యవస్థలు, పార్కింగ్ వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మంత్రి సీతక్క అధికారులకు స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, పోలీస్, అగ్నిమాపక, వైద్య విభాగాల మధ్య సమన్వయం ఉండాలన్నారు.అదేవిధంగా ఆదివాసీ సంప్రదాయాలు, జాతర ప్రత్యేకతలు దెబ్బతినకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం సమిష్టిగా పనిచేసి మేడారం మహా జాతరను విజయవంతంగా నిర్వహించాలన్నారు. భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు






printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TELTEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com